క్లుప్తంగా

బాధిత కుటుంబానికి చేయూత



మహబూబాబాద్ రూరల్: జిల్లా కేంద్రంలోని భవానిశంకర్ తండా వాసి బానోత్ భద్రమ్మ కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మృతిచెందగా జైహాత్తిరాం మహారాజ్ లంబాడ కుల సంఘం సభ్యులు బాధిత కుటుంబానికి శుక్రవారం నిత్యావసర సరుకులను అందజేశారు. కార్యక్రమంలో గన్యా, లక్ష్మణ్, ఆలునాయక్, రాందాస్, సాయిరాం, వెంకన్న, లక్ష్మణ్, రమేష్, నరేష్, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్ఠాపన వేడుకలు



డోర్నకల్: మండలంలోని తెల్లబండతండా గ్రామపంచాయతీ పరిధిలోని ఎర్రకుంటతండాలో విగ్రహ ప్రతిష్ఠ వేడుకలు ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్, ఎంపీపీ దరంసోత్ బాలునాయక్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సున్నా రమణ, సర్పంచ్ గుగులోత్ శ్రీను, ఉపసర్పంచ్ రఘు, తదితరులు పాల్గొన్నారు. హూన్యాతండాలోని రాముతండా రామాలయంలో ధ్వజస్తంభ ఏర్పాటు వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్‌తోపాటు సర్పంచ్ దేవిశంకర్‌నాయక్, ఎంపీటీసీ సభ్యులు భూక్యా శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ప్రతికార్యకర్తను కాపాడుకుంటా..

దంతాలపల్లి: ప్రతికార్యకర్తను కంటికి రెప్పల కాపడుకుంటా అని ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో జరిగిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ.. నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం సేవ చేస్తు ఆపదలో ఉన్న కార్యకర్తలకు అండగా ఉంటానని గుర్తుచేశారు. కార్యక్రమంలో మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు నరేష్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

శంకుస్థాపన

కురవి: సీరోలు మండల కేంద్రంలో శివాలయ, శ్రీవేంకటేశ్వరస్వామి చారిటబుల్ ట్రస్ట్ భవన నిర్మాణానికి శుక్రవారం శంకుస్థాపన కార్యక్రమాన్ని డీజీఎం అండ్ రీజినల్ హెడ్ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పి.సత్యం చేతుల మీదుగా నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ, స్వాతంత్ర్య సమరయోధులు వి.వెంకట్‌రెడ్డి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏజీఎం జీవీర్ నాయుడు, ట్రస్ట్ చైర్మన్ హర్షవర్ధన్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, రాజవర్ధన్‌రెడ్డి, సర్పంచ్ శ్యామల రంగమ్మ, తహసీల్దార్ విజయ్‌కుమార్, ఉప సర్పంచ్ నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

భజరంగ్‌దళ్‌ను నిషేధిస్తామనడం సరికాదు



తొర్రూరు: ధార్మిక సేవ చేస్తున్న భజరంగ్‌దళ్ సంస్థను నిషేధిస్తామని కాంగ్రెస్ నేతలు కర్ణాటకలో మాట్లాడటం సరికాదని బీజేపీ రాష్ట్ర నాయకులు పెదగాని సోమయ్య అన్నారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలో బీజేపీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సోమయ్య మాట్లాడుతూ భజరంగ్‌దళ్‌ను నిషేదించడమంటే హనుమంతుడిని చెరసాలలో బంధించడమేనని తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ అర్బన్ అధ్యక్షుడు పల్లె కుమార్, నాయకులు కుమార్, రాజేష్, యాకయ్య, రాయపురం రాజకుమార్ పాల్గొన్నారు.

ఓటు బ్యాంకు రాజకీయాలు

మహబూబాబాద్ అర్బన్: కర్ణాటక రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతుండగా ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడుతూ కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో భజరంగ్‌దళ్‌ను నిషేధిస్తామని ప్రకటించడం దుర్మార్గపు ఆలోచనని బీజేపీ జిల్లా అధ్యక్షులు వద్దిరాజు రామచంద్రర్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలో శుక్రవారం బీజేపీ నాయకులు నిరసన చేశారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కోకన్వీనర్ సతీష్, అసెంబ్లీ కన్వీనర్ మురళి, జిల్లా కోశధికారి శ్యామ్ సుందర్ శర్మ, యువమోర్చా జిల్లా అధ్యక్షులు సంపత్, నాయకులు పాల్గొన్నారు.

నష్టపరిహారం చెల్లించాలి

గార్ల: అకాల వర్షంతో వరిపంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈ ధర్నాను ఉద్దేశించి సంఘం జిల్లా కార్యదర్శి జి.సక్రు మాట్లాడారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రంను తహసీల్దార్ రాముకు అందజేశారు. కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ మండల అధ్యక్షుడు ఎస్.మనోహర్, సీహెచ్ గణేష్, చిన్న, కిషన్, సర్వన్, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయికి ఎదగాలి

వేసవి శిక్షణ శిబిరాలు ప్రారంభం

మరిపెడ: గ్రామీణ ప్రాంత క్రీడాకారులు జాతీయ స్థాయికి ఎదగాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపుడి నవీన్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని ఇండోర్ స్టేడియంలో విద్యార్థులకు షటిల్‌బ్యాడ్మింటన్ వేసవి కోచింగ్ సెంటర్‌ను ఆయన శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గుగులోతు సింధూర, ఎంపీపీ గుగులోతు అరుణ, మున్సిపల్ కమిషనర్ రాజు, కౌన్సిలర్ పానుగోతు సుజాతవెంకన్న, శ్రీనివాస్, పరశురాములు, లతీఫ్, తదితరులు పాల్గొన్నారు.

కురవి: వేసవి శిక్షణ శిబిరాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కురవి జెడ్పీ హైస్కూల్ హెచ్ఎం జయసాగర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్‌లో 6వ తరగతి నుంచి 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు వేసవిలో ఆంగ్లం, గణితం, సైన్స్, క్రీడలు, కళలపై శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మిర్యాల లక్ష్మయ్య, వార్డు సభ్యుడు నూతక్కి నర్సింహరావు, ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి జ్యోతి, హెచ్ఎంలు శంకర్‌నాయక్, వరదరాజులు, సాయిలు, లక్ష్మయ్య పాల్గొన్నారు.

డోర్నకల్: డోర్నకల్ మున్సిపాలిటీ పరిధిలో శుక్రవారం జెడ్పీహెచ్ఎస్‌లో తైక్వాండో శిబిరాన్ని మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న, అంబేద్కర్‌నగర్‌లో వెయిట్ లిఫ్టింగ్ శిబిరాన్ని మున్సిపల్ కమిషనర్ కె.శ్రీనివాసరావు, చర్చి కాంపౌండ్ గ్రౌండ్‌లో ఫుట్‌బాల్ శిబిరాన్ని వైస్ చైర్మన్ కోటిలింగం ప్రారంభించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కత్తెరసాల విద్యాసాగర్, కౌన్సిలర్లు కాలా సురేందర్ జైన్, హేమచంద్రశేఖర్, అశోక్ పాల్గొన్నారు.



మరిపెడ: కోచింగ్ సెంటర్ ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు

శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

కేసముద్రం: వేసవి శిక్షణ శిబిరాలను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని భారత వాలీబాల్ మాజీ కోచ్ టి.ప్రమోద్‌రెడ్డి సూచించారు. ఇనుగుర్తి మండల కేంద్రంలోని జెడ్పీఎస్ఎస్‌లో నిర్వహిస్తున్న వాలీబాల్ వేసవి శిక్షణ శిబిరాన్ని ఆయన సందర్శించారు. ఈ మేరకు క్రీడాకారులకు మెలకువలు నేర్పారు. కార్యక్రమంలో సర్పంచ్ దార్ల రామ్మూర్తి, శ్రీనివాస్, భిక్షపతి, మల్లారెడ్డి, పీఈటీ కొమ్మురాజేందర్, కిరణ్‌కుమార్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

చిన్నగూడూరు: క్రీడలతో శారీరక, మానసికోల్లాసం పెంపొందుతుందని ఎంపీపీ పద్మ వెంకట్‌రెడ్డి అన్నారు. మండలంలోని జయ్యారం ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన వేసవి శిక్షణ శిబిరాన్ని ఎంపీపీ పద్మ వెంకట్‌రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తేజోన్నత రెడ్డి, ఎస్ఎంసి చైర్మన్ వెంకన్న, ఉపాధ్యాయులు ఉపేందర్, నవీన్, రత్తునాయక్, రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

గూడూరు: మండల కేంద్రంలోని బాలుర హైస్కూల్‌లో శనివారం నుంచి ఈ నెల 31వ తేదీ వరకు 8,9,10వ తరగతి విద్యార్థులకు వేసవి శిక్షణ తరగతులు ఏర్పాటు చేస్తున్నట్లు ఇన్‌చార్జ్ మండల నోడల్ ఆఫీసర్ ఇ.చంద అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ హైస్కూల్‌లో శుక్రవారం ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో హెచ్ఎంలు చీర భిక్షపతి, కాంతారావు, పూల్‌సింగ్, పాల్గొన్నారు.



డోర్నకల్: వేసవి శిక్షణ శిబిరంలో పాల్గొన్న విద్యార్థులు



కురవి: శిక్షణ శిబిరంలో మాట్లాడుతున్న జయసాగర్

కొత్తగూడ: విద్యార్థుల్లో ప్రతిభను పెంచేందుకు మండలకేంద్రంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం నోడల్ అధికారి గుమ్మడి లక్ష్మినారాయణ వేసవి శిక్షణ తరగతులు ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ఆర్‌పిలు మస్తాన్, జుమ్మలాల్, పుష్పనీల, ఉపేందర్, వెంకన్న పాల్గొన్నారు.

రైతు సంక్షేమానికి సర్కారు కృషి

మహబూబాబాద్ రూరల్: రైతు సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పరిపాలన సాగిస్తుందని మానుకోట ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షుడు నాయిని రంజిత్ అన్నారు. మండలంలోని నడివాడ గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పీఏసీఎస్ చైర్మన్ నాయిని రంజిత్ శుక్రవారం ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ తాడూరి కృష్ణ, మానుకోట ఏఎంసీ వైస్ చైర్మన్ గుండా రాజశేఖర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అశోక్, సర్పంచ్ నర్మదగుట్టయ్య, పాల్గొన్నారు.

మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం

తొర్రూరు రూరల్: మండలంలోని మడిపెల్లి గ్రామంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఎంపీపీ తూర్పాటి అంజయ్య, జెడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళపెల్లి శ్రీనివాస్, జిల్లా రైతు సమితి సభ్యుడు రామసహాయం కిశోర్‌రెడ్డి ప్రారంభించారు. సర్పంచ్ వెల్పుల అంజలీ, ఉప సర్పంచ్ రామలింగం, రైతు కోర్డినేటర్, పీఏసీఎస్ డైరెక్టర్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.



తొర్రూరు రూరల్: కొనుగోలు కేంద్ర ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు

వైభవంగా లక్ష్మీనర్సింహస్వామి కల్యాణం

నర్సింహులపేట: మండల కేంద్రంలోని కపిలిగిరి పర్వతంపై శుక్రవారం రాత్రి వైభవంగా శ్రీలక్ష్మీనర్సింహస్వామి కల్యాణం ఘనంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన నాయిని జగదీశ్వర్‌రెడ్డి, శ్రీ యోగానంద లక్ష్మీనర్సింహస్వామి సేవాసమితి అధ్యక్షుడు బండి రమేష్ అధ్వర్యంలో కల్యాణం జరిగింది. భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సేవాసమితి సభ్యులు ఎరనాగి కిశోర్, పట్వారి ప్రేమ్‌కుమార్, యాకూబ్‌రెడ్డి, శేషుకుమార్‌తో పలువురు సౌకర్యాలు కల్పించారు.

మహబూబాబాద్ రూరల్: జిల్లా కేంద్రంలోని శ్రీ ఉమాచంద్రమౌళీశ్వరస్వామి వారి దేవాలయంలో శ్రీలక్ష్మీనరసింహస్వామి కల్యాణం కనులపండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు గుడి రాధాకృష్ణ మూర్తి, మారేపల్లి కౌశిక్ శర్మ, ముత్తేవి వెంకటకృష్ణ ప్రసాద్, హరి శ్రీవాత్సవ పాల్గొన్నారు.



నర్సింహులపేట: స్వామి వారి ఎదుర్కోళ్లు..

బుద్ధుడి ఆలోచన విధానంతోనే మార్పు

మహబూబాబాద్ రూరల్: బుద్ధుడి ఆలోచన విధానం అమల్లోకి తీసుకొచ్చినప్పుడే దేశంలో మార్పు సాధ్యమని విద్యుత్ శాఖ జిల్లా అధికారి జనగాం నరేష్ అన్నారు. మహబూబాబాద్ మహాలక్ష్మి మండల సమాఖ్య కార్యాలయంలో అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో బుద్ధుడి జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కామ సంజీవరావు, సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, మా అసోసియేషన్ అధ్యక్షుడు బొడ్డుపెల్లి ఉపేంద్రం, ఏబీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఇనుగుర్తి సుధాకర్, జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది దర్శనం రామకృష్ణ, టెలికాం అడ్వైజరీ కమిటీ సభ్యులు పొన్నాల యుగంధర్, నాయకులు పాల్గొన్నారు.

కేసముద్రం: మండల కేంద్రంలో గౌతమ బుద్ధుడి జయంతి ఉత్సవాలను అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు జెల్లంపల్లి శ్రీను, ప్రధాన కార్యదర్శి సుధాకర్, నేషనల్ హ్యూమన్ రైట్స్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పానుగంటి విష్ణువర్ధన్ పాల్గొన్నారు.

మహబూబాబాద్ అర్బన్: మానుకోట జిల్లా కేంద్రంలోని నలంద డిగ్రీ కళాశాలలో ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం గౌతమ బుద్ధుడి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు చాగంటి ప్రభాకర్, ట్రైబల్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు వీరునాయక్, జిల్లా నాయకులు పాల్గొన్నారు.



మహబూబాబాద్ రూరల్: బుద్ధుడి జయంతి వేడుకలో పాల్గొన్న నాయకులు

పనుల పరిశీలన

మహబూబాబాద్: మున్సిపాలిటీ భవన నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి అధికారులను కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. శుక్రవారం అనంతారం రోడ్డులో జరుగుతున్న నిర్మాణ పనులను నిర్మాణం చేస్తున్న మున్సిపాలిటీ భవన, నిర్మాణ పనులను, స్థానిక తహసీల్దార్ కార్యాలయం నుంచి డీసీసీ బ్యాంక్ వరకు నిర్మాణం చేయనున్న డివైడర్లు, సెంట్రల్ లైటింగ్ పనులను చైర్మన్ పరిశీలించారు. 35వార్డులో కంటి వెలుగు శిబిరంను సందర్శించాడు. కార్యక్రమంలో కమిషనర్ టి.ప్రసన్న రాణి, డీఈ సీహెచ్ ఉపేందర్, ఏఈ సురేష్, కౌన్సిలర్ గద్దె నీరజా పాల్గొన్నారు.

చిరుధాన్యాలతో ఆరోగ్యం

గూడూరు: సేంద్రియ విధానంతో పండించిన చిరుధాన్యాలైన రాగులు, జొన్నలు, సజ్జలు, కొర్రలు లాంటి వాటితో ఆరోగ్యంగా ఉంటామని లోడి సాంఘిక సేవా సంస్థ ప్రతినిధి కుసుమ సురేష్ అన్నారు. మండలంలోని అయోధ్యపురం పీహెచ్‌సీలో శుక్రవారం పంటలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎడ్యుకేటర్ పిచ్చిరెడ్డి, సీహెచ్ఎన్ కోమల, యమున, ప్రదీప్, హేమలత పాల్గొన్నారు.

జేపీఎస్‌లను క్రమబద్ధీకరించాలి



కేసముద్రం: దీక్షకు సంఘీభావం తెలుపుతున్న నాయకులు భరత్‌చందర్‌రెడ్డి, మురళీనాయక్



డోర్నకల్: వంటావార్పుతో నిరసన..



గూడూరు: హుస్సేన్‌నాయక్‌కు వినతిపత్రం ఇస్తున్న జేపీఎస్‌లు

జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ఉద్యోగ క్రమబద్ధీకరణ కోసం చేపట్టిన సమ్మె శుక్రవారం 8వ రోజుకు చేరింది. ఈ నిరసనలో భాగంగా జేపీఎస్‌ల కుటుంబ సభ్యులు, చిన్న పిల్లలు పాల్గొని సంఘీభావం తెలిపారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి, నియోజకవర్గ నాయకుడు డాక్టర్ మురళీనాయక్, బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు జాటోతు హుస్సేన్‌నాయక్ తదితర నాయకులు దీక్షకు సంఘీభావం తెలిపారు. - సాక్షి నెట్‌వర్క్

ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహిస్తాం



మాట్లాడుతున్న సత్యనారాయణ

మహబూబాబాద్: అమరవీరుల త్యాగాలకు చిహ్నం స్థూపాలని ఉద్యమ కాలం నాటి జేఏసీ నాయకులు డాక్టర్ డోలి సత్యనారాయణ, మహ్మద్ ఫరీద్, పిల్లి సుధాకర్ అన్నారు. స్థానిక ముత్యాలమ్మ గుడి వెనుక ప్రాంతంలో గల అమరవీరుల స్థూపం పునఃనిర్మాణ పనులను శుక్రవారం ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ అమరవీరుల త్యాగాలను స్థూపంలో చూసుకుంటు స్మరించుకుంటున్నామన్నారు. పదిహేను రోజుల్లో స్థూపం పూర్తి చేసి జూన్ 2నుంచి రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాలను ఘనంగా నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో హన్మంత్, తదితరులు పాల్గొన్నారు.

జీపీ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలి

తొర్రూరు: గ్రామ పంచాయతీ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని కారోబార్లు, పంచాయతీ కార్మికుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గంగారబోయిన సంతోష్ డిమాండ్ చేశారు. పంచాయతీ సిబ్బంది సమస్యల పరిష్కారం కోరుతూ రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా శుక్రవారం డివిజన్ కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఎదుట సిబ్బంది నిరవధిక సమ్మెలో పాల్గొన్నారు. కార్యక్రమంలో సిబ్బంది మధు, రాజు, మహేందర్, గుంశావళీ, యాకన్న, క్రాంతిలు పాల్గొన్నారు.

పెద్దవంగర: మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట మండలంలోని ఆయా గ్రామల కారోబార్లు, సిబ్బంది తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పలు డిమాండ్లతో సమ్మె చేపట్టారు. ఈ కార్యక్రమంలో యూనియన్ మండల అధ్యక్షుడు కాసాని అశోక్, కుమారస్వామి, శ్రీకాంత్, సుమన్, దేవా, యాకుబ్ పాల్గొన్నారు.



తొర్రూరు: సమ్మెలో పాల్గొన్న పంచాయతీ సిబ్బంది

మరిపెడ: మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో పంచాయతీ సిబ్బంది, కారోబార్ల నిరవధిక దీక్షను సంఘం మండల అధ్యక్షుడు జానీమియా ఆధ్వర్యంలో శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కే జానీమియా, అలువాల యాదగిరి, సిబ్బంది నరేష్, మహేష్, నగేష్, యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న వీఓఏల నిరసన



గార్ల: బిందెలు ఎత్తుకొని ప్రదర్శన నిర్వహిస్తున్న వీఓఏలు

గార్ల: వీఓఏల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం గార్ల పురవీధుల్లో వీవోఏలు బిందెలు ఎత్తుకొని ప్రదర్శన చేస్తూ నిరసన తెలిపారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాసరావు, వీఓఏలు శోభారాణి, ఉమ, వినోద, రమ, లక్ష్మి, సురేష్, సైదులు పాల్గొన్నారు.

నెల్లికుదురు: వీఓఏల సమస్యలను పరిష్కరించి వారి వెట్టి చాకిరి నుంచి విముక్తి కల్గించాలని సీపీఎం మండల కార్యదర్శి పెరుమాండ్ల తిలక్ బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వీఓఏల సమ్మెను శుక్రవారం సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో నాయకులు సైదులు, వీఓఏలు యాకయ్య, హనుమంతు, బాలాజి, రమేష్, లింగ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

గూడూరు: ప్రభుత్వం స్పందించి వీఓఏల సమస్యలను పరిష్కరించాలని సంఘం అధ్యక్షురాలు శ్రీలత డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం మండల కేంద్రంలో చేపట్టిన సమ్మె 19వ రోజుకు చేరుకుంది.

పరామర్శ..

మరిపెడ రూరల్: మండలంలోని అబ్బాయిపాలెం రెవెన్యూ పరిధిలోని ధరావత్‌తండా గ్రామ పంచాయతీకి చెందిన ధరావత్ వీరన్న (50) గుండెపోటుతో గురువారం రాత్రి మృతి చెందాడు. శుక్రవారం విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ మృత దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు సర్పంచ్ ధరావత్ సక్రి ఉన్నారు.

సంక్షిప్త సమాచారం

నేడు బస్‌పాస్ మేళా

నెహ్రూసెంటర్: మహబూబాబాద్ ఆర్టీసీ ఆధ్వర్యంలో నేడు దివ్యాంగులకు నెక్కొండ మండలంలోని నాగారం, గుండెంగ గ్రామంలో బస్సుపాసు మేళాను నిర్వహిస్తున్నామని ఆర్టీసీ డీఎం జె.విజయ్ శుక్రవారం తెలిపారు. సదరం సర్టిఫికెట్, ఆధార్ కార్డు జిరాక్స్, ఐటీ కార్డుకు రూ.50 చెల్లించి బస్సు పాసులు పొందాలన్నారు.

భవన నిర్మాణ కార్మికుల ధర్నా

కేసముద్రం: భవన నిర్మాణ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలంటూ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఏఐసీటీయూ ఆధ్వర్యంలో శనివారం ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా ఆసంఘం జిల్లా అధ్యక్షుడు కంచ వెంకన్న మాట్లాడారు. అనంతరం ఆర్ఐ కృష్ణప్రసాద్‌కి వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు కత్తుల శ్రీనివాస్, మండల కార్యదర్శి ఎస్కే సలీం, బిచ్చానాయక్, రమేష్, సురేష్ పాల్గొన్నారు.

మహా అన్నదానం

కురవి: మండల కేంద్రంలోని భద్రకాళీ సమేత శ్రీవీరభద్రస్వామి ఆలయం ఎదురుగా శుక్రవారం డోర్నకల్ నియోజకవర్గ కాంగ్రెస్ బాధ్యుడు డాక్టర్ రాంచంద్రునాయక్ జన్మదినోత్సవం, పెళ్లిరోజును పురస్కరించుకుని మహా అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో నాయకుడు అంబటి వీరభద్రం, టౌన్ అధ్యక్షుడు నారాయణ రాజేందర్‌కుమార్, గణేష్, ఆనందం, వీరభద్రం, లక్ష్మయ్య, తదితరుల పాల్గొన్నారు.

నివాళి

కేసముద్రం: మండల కేంద్రంలో ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో అరుణోదయ సంస్కృతి సమాఖ్య రాష్ట్ర పూర్వ అధ్యక్షుడు రామారావు వర్ధంతి కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. భారత కార్మిక సంఘాల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాస్, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర కార్యదర్శి శివారపు శ్రీధర్, ఉపాధ్యక్షుడు సీతారామయ్య, అనురాధ, విశ్వనాథ్, రాసోద్దిన్, శివబాబు, తదితరులు పాల్గొన్నారు.

గడ్డివాము దగ్ధం

పెద్దవంగర: మండలంలోని బావోజీ తండాకు చెందిన రైతు జాటోతు మాంగ్యా తన వ్యవసాయ క్షేత్రంలో గడ్డివాముకు ప్రక్కనే విద్యుత్ వైర్లు తగలడంతో నిప్పురవ్వలు ఎగిసిపడ్డాయి. మంటలు వ్యాపించి గడ్డివాము దగ్ధమైంది. గడ్డివాము విలువ రూ.20వేలు ఉంటుందని బాధిత రైతు మాంగ్యా తెలిపాడు.

కేసు నమోదు

గార్ల: మండలంలోని బుద్దారం గ్రామానికి చెందిన బానోత్ గోది కాపు సారా విక్రయిస్తుండగా పోలీసులు దాడి చేసి 10లీటర్ల కాపుసారాను స్వాధీనం చేసుకొని ఆమెపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై బానోత్ వెంకన్న శుక్రవారం తెలిపారు.

ఆర్థోపెడిక్ సేవలు ప్రారంభం

గార్ల: గార్ల సీహెచ్‌సీ ఆస్పత్రిలో ఆర్థోపెటిక్ సేవలు ప్రారంభించినట్లు, ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సీహెచ్‌సీ వైద్యులు హనుమంతరావు శుక్రవారం తెలిపారు.

పేదల కష్టాలను గాలికొదిలిన కేంద్రం

డోర్నకల్: నిత్యవసర ధరలను పెంచి పేదల కష్టాలను కేంద్ర పెద్దలు గాలికొదిలేశారని సీపీఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి అన్నారు. దేశ్‌కీ బచావో, బీజేపీ హఠావో నినాదంతో సీపీఐ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని పలు వీధుల్లో గడపగడపకు సీపీఐ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు పోగుల శ్రీనివాస్, నెల్లూరు నాగేశ్వర్‌రావు, తురక రమేష్, ప్రభేష్, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

కారల్ మార్క్స్ జయంతి

కొత్తగూడ: ప్రజల శ్రమ దోపిడీ ఉన్నంత కాలం విప్లవం ఉంటుందని సీపీఐ(ఎంఎల్), న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని అయిలయ్య అన్నారు. విప్లవ సిద్ధాంత కర్త కారల్ మార్క్స్ జయంతిని మండలంలోని ముస్మి గ్రామంలో నిర్వహించారు. కార్యక్రమంలో ముస్మి సర్పంచ్ కల్తి రమ, నాయకులు దేవేందర్, సోమన్న, యుగెందర్, రాజమల్లు, మోహన్ పాల్గొన్నారు.

కొనుగోళ్లు వేగవంతం చేయాలి

బయ్యారం: ధాన్యం, మొక్కజొన్నల కొనుగోళ్లను వేగవంతం చేయాలని ఏఐకేఎంఎస్ రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం మండలంలోని వెంకట్రాంపురంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వాతావరణ పరిస్థితుల మూలంగా అమ్మకానికి తెచ్చిన పంటను కాపాడుకునేందుకు రైతులు పలు తిప్పలుపడాల్సి వస్తుందన్నారు. తేమశాతం వచ్చిన పంటను వెంటనే కాటాలు పెట్టి గోడౌన్‌లకు తరలించాలన్నారు.

ప్రజా సేవకుడి ఆశయ సాధనకు కృషి చేయాలి

గూడూరు: ప్రజా సమస్యల పరిష్కారం కోసం సేవా మార్గంలో పయనించిన కామ్రెడ్ వంచ రవీందర్‌రెడ్డి ఆశయ సాధనకు కృషి చేయాలని సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు నర్రా శ్రావణ్ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం సీపీఐ మండల కన్వీనర్ మాలోతు రవీందర్ ఆధ్వర్యంలో రవీందర్ రెడ్డి వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. చిరంజీవి, మహేశ్, శ్రీను, శ్రీనివాస్, నరేష్‌గౌడ్ పాల్గొన్నారు.

మొలకెత్తిన పంటలను కొనుగోలు చేయాలి

దంతాలపల్లి: మండలం అకాల వర్షాలకు మొలకెత్తిన ధాన్యాన్ని మద్దతు ధరతో ప్రభుత్వమే కొనుగోలు చేయాలని అఖిల భారత ప్రగతి శీల రైతు సంఘం ప్రజాపంథా ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని పెద్దముప్పారం గ్రామంలో వరి పంటలను పరిశీలించారు. కార్యక్రమంలో నాయకులు రాములు, రాజేశ్వర రెడ్డి, వెంకన్న, లింగన్న, మధు పాల్గొన్నారు.

వీఆర్ఏల ముందస్తు అరెస్టు

డోర్నకల్: వరంగల్‌లో మంత్రి కేటీఆర్ పర్యటన నేపథ్యంలో శుక్రవారం వీఆర్ఏలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మండలంలోని పలు గ్రామాలకు చెందిన వీఆర్ఏలను డోర్నకల్ పోలీసులు అదుపులోకి తీసుకుని మధ్యాహ్నం విడిచి పెట్టారు.

పెద్దవంగర: మండలంలో వీఆర్ఏలను ముందుస్తు అరెస్ట్ చేశారు. కార్యక్రమంలో సంఘం మండల ప్రధాన కార్యదర్శి రమణబోయిన రవి, వీఆర్ఏలు నాగరాజు, సతీష్, అంజయ్య, యాకయ్య, వెంకన్నలు అరెస్టయిన వారిలో ఉన్నారు.

కేసముద్రం: మంత్రి కేటీఆర్ వరంగల్ పర్యటన నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శనివారం వీఆర్ఏలను ముందస్తు అరెస్టు చేసి కేసముద్రం పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు ఎస్సై తిరుపతి తెలిపారు.

దంతాలపల్లి: మండలంలో వీఆర్ఏలను ముందస్తు అరెస్టు చేసినట్లు ఎస్సై కూచిపుడి జగదీష్ తెలిపారు. వీఆర్ఏల మండల అధ్యక్షుడు పులుగుజ్జ మధు, బాలరాజ్, తదితరులు ఉన్నారు.